## ఫిర్యాదు చేసినందుకు కత్తితో దాడి

### ముగ్గురు నిందితులు అరెస్ట్.. పరారీలో మరో ఇద్దరు

జియాగూడ, జనవరి 30 : ఇంటి పక్కన ఉన్న యువతిని వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు ఫిర్యాదుదారుడిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన కుల్సుంపుర పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సునీల్ తెలిపిన వివరాల ప్రకారం...జియాగూడ వెంకటేశ్వర్‌నగర్ ప్రాంతానికి చెందిన యువతిని కొంతమంది యువకులు వేధిస్తున్నారు. దీంతో యువతి ఇంటి పక్కనే ఉన్న ఆకాశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఆ యువకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. కాగా.. బుధవారం రాత్రి యువకులు హర్ష, శ్రీకాంత్, దీపక్, ఆకాశ్, పవన్ అలియాస్ మోగ్లీలు తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అంటూ హోటల్ నిర్వాహకులైన ఆకాశ్, వికాస్‌లపై కత్తితో దాడికి పాల్పడ్డారు. వికాస్‌కు తీవ్ర గాయం కాగా దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులు శ్రీకాంత్, దీపక్, ఆకాశ్‌లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు త రలించారు. హర్ష, పవన్ అలియాస్ మోగ్లీలు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



**ఎమ్మెల్సీ కవితకు చిత్రపటం బహూకరణ**

ప్రముఖ చిత్రకారుడు మక్తార్ పెన్నుతో గీసిన ఎమ్మెల్సీ కవిత చిత్రపటాన్ని గురువారం ఆమెకు కానుకగా అందజేస్తున్న గోషామహల్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అనంద్ కుమార్ గౌడ్, అహ్మద్, తదితరులు - అబిడ్స్, జనవరి 30

## సనాతన ధర్మ రక్షణకు పాటుపడాలి

- కుంభమేళా ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేయాలి
- త్రివేణి సంగమనీరు అందరికీ అందేలా శంకరాచార్య పీఠాలు బాధ్యత తీసుకోవాలి
- అశ్విని ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్



డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్

సిటీ బ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): దేశంలోని మఠాలు, పీఠాలు ప్రజల్లోకి వచ్చి సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలని అశ్విని ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ అన్నారు. సనాతన ధర్మ వైభవం, ఇతర ధార్మిక కార్యక్రమాలపై భవిష్యత్ కార్యాచరణకు తన అభిప్రాయాలు, సూచనలు తెలపడానికి ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వ్యాకరణం నాగేశ్వర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ఓ జాతీయ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కుంభమేళా ఏర్పాట్లు, అక్కడి పరిస్థితులపై మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలకు దేశంలోని వివిధ శంకరాచార్య మఠాధిపతులు స్పందించారు. నాగేశ్వర్‌ను సలహాలు, సూచనలు ఇవ్వడానికి రావాలని జ్యోతిర్మట్ శంకరాచార్య శ్రీ అవి ముక్తేశ్వరానందస్వామి జ్యోతిష్ పీఠం ఆహ్వానించింది. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ... సుమారు 35 కోట్ల మంది సనాతన ధర్మాన్ని ఆచరించేవారు హాజరవుతున్న కుంభమేళాలో సేవలు చేయడానికి శంకరాచార్య పీఠం వారు ముందుకు రావాలని సూచించారు. కుంభమేళాకు రాలేని స్థితిలో ఉన్న 75 శాతం మందికి త్రివేణి సంగమ నీటిని పంపించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. పవిత్రమైన నీరు అందరికీ అందేవిధంగా నాలుగు శంకరాచార్య పీఠాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షులైన శంకరాచార్య పీఠాధిపతులు స్పందించకుంటే భక్తులు నిరాశ చెందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక, లౌకిక, దైవిక విషయాలు, ధర్మ బోధన కార్యక్రమాలపై, పవిత్ర యజ్ఞాలపై శంకరాచార్య మఠాలు చూపుతున్న శ్రద్ధ గొప్పదని కొనియాడారు. అదేవిధంగా సనాతన ధర్మ రక్షణకు ముందుకు రావాల్సిన బాధ్యత మఠాలపై ఉందని అన్నారు.

## ఆపరేషన్ ధూల్‌పేటలో 53మందికి ప్రశంసా పత్రాలు

సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులు తమ విధులను సామాజిక బాధ్యతతో నిర్వర్తించినప్పుడే మంచి ఫలితాలు ఉంటాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. 'ఆపరేషన్ ధూల్‌పేట'లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 53మంది ఎక్సైజ్ ఉద్యోగులకు గురువారం ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈడీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ ధూల్‌పేటలో భాగంగా ఎక్సైజ్, ఎస్‌టీఎఫ్ బృందాలు కష్టపడి పనిచేయడంతోనే ఆరు నెలల్లో గంజాయి అమ్మకాలను దాదాపుగా కనుమరుగు చేయగలిగామన్నారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు అహర్నిశలు శ్రమించాయని, రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను తుదిముట్టించే వరకు సిబ్బంది, అధికారులు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఈడీ.. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 53మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అదనపు ఎస్పీ భాస్కర్, ధూల్‌పేట ఇన్‌చార్జి నంద్యాల అంజిరెడ్డి, ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు, డీఎస్పీ తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



'ఆపరేషన్ ధూల్‌పేట'లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎక్సైజ్ ఉద్యోగులకు గురువారం ఆబ్కారీ భవన్‌లో ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

బొల్లారం, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తిరుమలగిరి చిన్నన్న తోటలోని గాంధీ విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా పార్టీ కార్యకర్తలతో కలిసి తిరుమలగిరిలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను 420 హామీలు సంవత్సరం తిరిగే లోపు అమలు చేస్తామని దొంగమాటలు చెప్పారని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు, సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు నరసింహ ముదిరాజ్, సీనియర్ నాయకులు రావుల సతీశ్, సత్యనారాయణ గౌడ్, జంగిలి రాజు, అశోక్, కిరణ్, జేపీ శ్రీనివాస్, శ్రీను పాల్గొన్నారు.

**IN THE HON'BLE I ADDL. FAMILY COURT, INTEGRATED FAMILY COURT COMPLEX, KALPATARUVU AT HYDERABAD**
**O.S.No. 8 of 2024**
**Between:**
Mrs. Jayalalitha ...Plaintiff
AND
All concerned ...Defendants

Take notice that the petitioner filed a suit for Declaration and Injunction vide O.S.No. 8/2024 on the file of the Hon'ble I Addl. Family Court, Integrated Family Court Complex, Kalpataruvu, Hyderabad and the said matter is posted on 03-02-2025 for appearance for those who are having interest and objections. In default of your appearance on the said date and time, the matter shall be decided by the Hon'ble Court.

(BY ORDER OF THE COURT)
**M.VENKATESWARI, Advocate**
12-13-1247, Street No. 8,
Tarnaka, Beside Union Bank of India,
Lallagudal, Secunderabad-500 017,
**Mobile: 9912100977.**
Hyderabad, Date: 31-01-2025

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

**OLD AGE HOME**



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

**BUSINESS OFFER**

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722


★మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ కావలెను. 8106734546. NT-329010

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

**PLOT FOR SALE**



★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ|| డె|| స్పాట్ రిజి|| విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

**PLOTS & LANDS FOR SALE**

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

**LAND FOR SALE**

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

**WANTED**





★అర్జెంటుగా శేరిలింగంపల్లి మున్సిపాలిటీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం. సంప్ర: 9392663777, 9246663777. NT-326647

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమనగల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం||లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

**CHANGE OF NAME**

★I, RAHUL SAMBA, S/o. SAMA RAJA REDDY, R/o. H.No. 103/11, Aashrya Apartment, HUDA Complex, Opp: Ramalayam Temple, Sarooragar, Ranga Reddy District-500 035, Telangana. Changed My Name as SAMA RAHUL REDDY. NT-329071

★I, KAVELI AJIT KUMAR, S/o. Late Kaveli Jaya Rama Chary, R/o. H.No. 12-1-312, Plot No. 4, Bandlaguda, Anand Nagar Colony, Nagole, Uppal, Medchal-Malkajgiri Dist., TG. Changed My Son Name K.GOWTHAM KUMAR to KAVELI JAYAKESARI. NT-329072

★I, Mr. BASUPALLY RAJENDAR REDDY, S/o. Basupally Ramakrishna Reddy, R/o. H.No. 9-1-224/A/2/34/10/1, Prashanth Nagar, Langer House, Hyderabad-500 008, T.S. In My Passport My Spouse Name is Mentioned as MOUNIKA REDDY GANGULA. Correct My Spouse Name as per Aadhar Card GANGULA MOUNIKA instead of MOUNIKA REDDY GANGULA. NT-330956

★I, A NEERAJA KUMARI, (Old Name), W/o. K Mohan Babu, R/o. H.No. 5-5-35/NSS/ A-411, Paparayadu Nagar, Kukatpally. I Changed My Name after Marriage as AYDULA NEERAJA (New Name) vide affidavit No. BM 621577 for all purposes in future. NT-Sri Ads

**CHANGE OF NAME**

★I, POOSA MANJULA, D/o. Poosa Shankaraiah, R/o. 3-7-84/1, Indira Nagar, Ramanthapur, Hyderabad-13, Telangana. Changed My Name as AYESHA FATHIMA for all future purposes. NT-337391

**LOST**

★I, AVVULA SHEKAR, S/o. Aavula Rama Chandraiah, R/o. 3-16-106/3/A/4, Venkat Reddy Nagar, Ramanthapur, Medchal-Malkajgiri. Lost Original Sale Deed Document No. 9844/2020, SRO UPPAL, while travelling from Ramanthapur to Boduppal. If found, please Cont: 9849599114. NT-337392

★I, CHALLA PRASANNA KUMAR, S/o. Late Sri Somraj Ram Challa, R/o. H.No. 8-2-293/82/NL/1, Plot No. 126, MP/MIA Colony, Jubilee Hills, Hyderabad-33, has Lost My Original Regd. Sale Deed Link Document No. 789/1998, SRO Rajendranagar, Lost while travelling from Gachibowli to Narsingi Circle. If anyone found, pls. Cont: 9959202222. NT-327022

★I, PASUPULETI RAJESH, S/o. Pasupuleti Sankaraiah, R/o. H.No. B-699 S5, NGO's Colony, Vanasthalipuram, Hayathnagar, Rangareddy District, Telangana-500 070 on Date: 27-01-2025. Lost My Passport time of travel in RTC Bus Kothapet to Nagole. Indian Passport Number: A0083111, Date of Expiry 28-01-2006, place of issue: Hyderabad. If found, please Call: 9849843751. NT-327469

★I, BHUPATIRAJU SAI HIMENDRA VARMA, R/o. P.No. 2-20/B/8, Palams Apts., Amberpet, Hyderabad-500 013, Indian Passport Holder that I Lost the Original Indian Passport No: P5889030, while travelling in RTC Bus from Bowenpally to Thadband. If found, pls. Contact me: 7901156048. NT-327023

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

## గోషామహల్ గ్రౌండ్‌లో ఉస్మానియా నిర్మించ వద్దు





హజారీ భవన్‌లో ఆందోళన చేస్తున్న నాయకులు

అబిడ్స్, జనవరి 30 : గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖాన నిర్మించవద్దంటూ గోషామహల్ నియోజకవర్గంలోని అఖిల పక్ష నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్ద ఎత్తున సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గురువారం గోషామహల్ నుంచి బాలయ్య బాడ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్, ఆల పురుషోత్తం రావు, మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్, కేడి దినేశ్, వినోద్ యాదవ్, కోటి శైలేశ్ కుర్మ, వాసు ముదిరాజ్, దత్తుతో పాటు వందలాది మంది రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాకు దిగారు. గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ పరిసరాల్లో లక్షలాదిమంది జీవిస్తున్నారని ఉస్మానియా దవాఖాన నిర్మిస్తే వారంతా అనారోగ్యం పాలవుతుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల పక్షం నాయకులతో పాటు గోషామహల్ ప్రాంతంలోని ఫ్లై వుడ్ అసోసియేషన్, హార్డ్‌వేర్ అసోసియేషన్, తదితర నాయకులు సైతం సంఘీభావం ప్రకటించారు. ఉస్మానియా దవాఖానను ఉన్న చోటే నిర్మించాలని, లేకుంటే అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆర్థిక ఇబ్బందులతో కానిస్టేబుల్ ఆత్మహత్య



వెంకటేశ్వర్లు (ఫైల్)

గోల్నాక, జనవరి 30 : ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... అంబర్‌పేట దుర్గానగర్‌లో నివాసముంటూ మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు (42)కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. 2007 బ్యాచ్‌కు చెందిన వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. కానిస్టేబుల్ ఆర్థిక ఇబ్బందులు కారణంగానే ఆత్మహత్యకు పాల్పడ్డాడని భావిస్తున్నారు.

## పనులు చేయించుకుని జీతాలివ్వరా..

- వేతనాలు చెల్లింపులో జాప్యం ఎందుకు..
- శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ల ఆందోళన

శేరిలింగంపల్లి, జనవరి 30: కాంగ్రెస్ సర్కార్ ఇటీవల చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఔట్ సోర్సింగ్ ఆపరేటర్లు తమ వేతనాలు చెల్లించాలని గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. ఏజెన్సీ ద్వారా తమతో పనులు చేయించుకున్న జీహెచ్‌ఎంసీ అధికార యంత్రాంగం అందుకు సంబంధించిన వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పనిచేసిన డాటా ఎంట్రీ ఔట్ సోర్సింగ్ ఆపరేటర్లు పలువురు సర్కిల్ ఉపకమిషర్ కార్యాలయానికి చేరుకొని తమకు వేతనాలు చెల్లించకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారని డీసీ ముకుంద్‌రెడ్డి నిలదీశారు. వెంటనే నిధులు చెల్లించాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. వచ్చిన నిధులను అధికారులు దారి మళ్లించారంటూ ఆరోపించారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. తమకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు ఇంతవరకు మంజూరు కాలేదని, జీహెచ్‌ఎంసీ అన్ని సర్కిళ్లలో ఇదే పరిస్థితి నెలకొందని అధికారులు సర్ధిచెప్పారు. ఇప్పటివరకు ఔట్ సోర్సింగ్ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సంబంధిం డబ్బులు రాలేదని, వస్తే నేరుగా వారివారి బ్యాంకు అకౌంట్లలో పడుతాయని సముదాయించారు. దీంతో ఔట్ సోర్సింగ్ డాటా ఏంట్రీ ఆపరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు. శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ డాటా ఏంట్రీ ఆపరేటర్లకు సంబంధించి నిధులు దారి మళ్లించారని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సర్కిల్ ఏఎంసీ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగలేదని, ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందని, వస్తే నేరుగా సంబంధిత ఏజెన్సీ ద్వారా వారివారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని చెప్పారు.

## యువతిపై లైంగికదాడి.. డ్యాన్సర్ అరెస్ట్



నిందితుడు లకావత్ రాము

బంజారాహిల్స్,జనవరి 30: ప్రేమ పేరుతో యువతిని నమ్మించి లైంగికదాడికి పాల్పడిన డ్యాన్సర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్ ప్రాంతానికి చెందిన లకావత్ రాము (24) సినిమాల్లో డ్యాన్సర్‌గా పనిచేస్తుంటాడు. రెండేళ్ల క్రితం అతనికి కృష్ణానగర్‌లో నివాసం ఉంటూ సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తున్న యువతి(21) ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయింది. కొన్నాళ్ల తర్వాత వారి పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించిన రాము.. ఆమెను గదికి తీసుకువెళ్లి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండేళ్లు దాటినా పెళ్లి మాట ఎత్తకపోవడంతో ఇటీవల పలుమార్లు రామును నిలదీసింది. త్వరలో పెళ్లి చేసుకుంటానంటూ ఇటీవల ముఖం చాటేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు రెండ్రోజుల క్రితం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం నిందితుడు రామును అదుపులోకి రిమాండ్‌కు తరలించారు.

## నగరంలో గంజాయి చాక్లెట్లు

### రాజస్థాన్ నుంచి తీసుకొచ్చి విక్రయం

### నిందితుడు అరెస్ట్.. 24 కిలోల మత్తు చాక్లెట్లు స్వాధీనం



సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్ కేంద్రంగా నగరంలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.2లక్షల విలువ చేసే 24కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఆబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం...రాజస్థాన్ ప్రాంతానికి చెందిన గోరక్ సాహె ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి కూకట్‌పల్లిలో నివాసముంటున్నాడు. కూలీ పనిచేసే గోరక్ వచ్చే ఆదాయం సరిపోక సొంతప్రాంతంలో తక్కువ ధరకు లభించే గంజాయి చాక్లెట్లను రైలు మార్గం ద్వారా నగరానికి తీసుకువచ్చి విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం కూకట్‌పల్లిలోని పలు చోట్ల నిఘా పెట్టారు. అదే సమయంలో గోరక్‌సాహె స్థానికంగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. నిందితుడి వద్ద నుంచి రూ.2లక్షల విలువైన 120గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఒక్కో ప్యాకెట్‌లో 40మత్తు చాక్లెట్లు ఉంటాయని, ఒక్కో చాక్లెట్‌ను స్థానికంగా రూ.40ల చొప్పున విక్రయిస్తున్నట్లు నిందితుడు అధికారుల విచారణలో వెల్లడించాడు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఎస్‌టీఎఫ్ సీఐలు చంద్రశేఖర్, భిక్షారెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, తదితరులున్నారు.

## హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే కారు దగ్ధం

### సినీ దర్శకుడి ఫిర్యాదుతో కేసు

బంజారాహిల్స్, జనవరి 30: హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో తన కారు అగ్ని ప్రమాదంలో దగ్ధమయింటూ ఓ సినీ దర్శకుడు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వెంగళరావునగర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ ఖురానా సమీర్ హుస్సేన్ సినీ దర్శకుడు. ఈ నెల 27న రాత్రి బంజారాహిల్స్ రోడ్ నం. 12, ఎమ్మెల్యే కాలనీలోని సామాది ఇండియన్ కిచెన్ అనే రెస్టారెంట్‌కు వెళ్లాడు. తన స్కోడా కారును పార్క్ చేసేందుకు వ్యాలెట్ డ్రైవర్‌కు ఇచ్చాడు. రెస్టారెంట్‌లోకి వెళ్లిన అరగంట తర్వాత బయటకు వచ్చి చూడగా తన కారు పార్కింగ్‌లో కనిపించలేదు. కారు గురించి వాకబు చేయగా సమీపంలోని కేబీఆర్ పార్కుకు చెందిన పార్కింగ్ స్థలంలో పార్క్ చేశారని తేలింది. అదే సమయంలో వ్యాలెట్ పార్కింగ్ డ్రైవర్ అక్కడకు వచ్చి పార్క్ చేసిన కారు ఇంజన్లో మంటలు వస్తున్నాయని చెప్పాడు. దీంతో కారు వద్దకు వెళ్లగా ఇంజన్ మొత్తం కాలిపోయి కనిపించింది. తాను కారు ఇచ్చేటప్పుడు బాగానే ఉందని, రెస్టారెంట్ ముందు పార్క్ చేయకుండా వేరేచోటకు ఎలా తీసుకువెళ్తారని సమీర్ హుస్సేన్ ప్రశ్నించినా సమాధానం ఇవ్వలేదు. కాగా.. తన కారు అగ్నిప్రమాదంలో దగ్ధం కావడానికి రెస్టారెంట్ నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఘటనా స్థలం బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందని ఫిలింనగర్ పోలీసులు చెప్పగా గురువారం బాధితుడు అక్కడ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.